**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.09.2018.**

# <u>గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి 10 సం॥ల జైలు మరియు రూ.1 లక్ష జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం నెం.479/2017 సెక్షన్ 8 (సి) రెడ్‌విత్ 20 (బి) (II) (సి) ఆఫ్ ఎన్.డి.పి.ఎస్. చట్టం** కేసులో నిందితుడైన పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం గ్రామానికి చెందిన కరిమి సాయిమల్లేశ్వరరావుపై ది.05.09.2018న మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో నేరం రుజువైనందున నిందితుడుకి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గంజాయి అక్రమ రవాణాపై సమాచారం అందుకున్న సత్యనారాయణపురం పోలీసులు ది.18.8.17న భానూనగర్ జంక్షన్ వద్ద నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో అప్పీ ఆటోలో గంజాయితో ప్రయాణిస్తున్న నిందితుడు భానూనగర్ వద్ద పోలీసుల తనిఖీలు గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా చాకచక్యంగా సత్యనారాయణపురం పోలీసులు ఇతన్ని అదుపులోకి తీసుకుని, ఆటోను తనిఖీ చేసి సంచుల్లో నింపిన 50 కిలోల గంజాయిని గుర్తించడం జరిగింది. విచారణలో విశాఖజిల్లా ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసిన గంజాయిని గుంటూరు జిల్లా తాడేపల్లిలో విక్రయించేందుకు వెళుతున్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో కరిమి సాయి మల్లేశ్వరరావును అరెస్ట్ చేసి అతనిపై **సెక్షన్ 8 (సి) రెడ్‌విత్ 20 (బి) (II) (సి) ఆఫ్ ఎన్.డి.పి.ఎస్. చట్టం క్రింద** కేసు నమోదు చేసి, గంజాయి కలిగిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున అదనపు పిపి శ్రీమతి సుశీల గోపాల్ గారు వాదనలు వినిపించగా, నిందితుడైన కరిమి సాయిమల్లేశ్వరరావుపై నేరం రుజువు కావడంతో మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ బి.వి.సుబ్రమణ్యం గారు ది.5.9.18న ఇతనికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --